

## దగాకోర్ దయాకర్‌రావును పాలకుర్తి నుంచి

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 22, నవంబర్ 2023 పేజీలు: 04

# తరిమికొట్టాలి..

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 21

**వీరనారి చాకలి అయిలమ్మ** పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ అని,చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని నయా నిజాం కేసీఆర్, దయాకొరు దయాకర్ రావును పాలకుర్తి నియోజకవర్గం నుండి తరిమికొట్టాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థి మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. తొర్రూర్ మండలంలోని మడిపల్లి,కంఠయపాలెం, సోమ వరపు కుంట తండా,హచ్చు తండా, టిక్య తండా, గుడిబండ తండా గ్రామాలలో మిగతా 2లో..



# నియంత పాలనకు చరమగీతం పాడాలి

### ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ పిలుపు



తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 21:

**యువత బలిదానాలతో** పోరాడి సాధించుకున్న తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుందని, ఈ ఎన్నికల్లో ఆ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసీసీ అధికార ప్రతినిధి డాలి శర్మ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి లతో కలిసి డాలి శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా డాలి శర్మ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని స్కామ్‌లలో కేసీఆర్ ఫ్యామిలీ ఉందన్నారు. ఇంటింటికి లిక్కర్ స్కీమ్ అన్నట్లు కవిత లిక్కర్ వ్యాపారం చేస్తుందన్నారు. తెలంగాణలో 35 వేల మంది మహిళలు మిస్సింగ్ అయినా ఏ ఒక్క పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు కాలేదన్నారు. బీజేపీ గ్యాస్ ధర అడ్డగోలుగా పెంచిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మిగతా 2లో..









# దగాకోర్ దయాకర్ రావును పాలకుర్తి నుండి తరిమికొట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

జరిగిన ఎన్నికల ప్రచారంలో యశస్విని రెడ్డి పాల్గొన్నారు. యశస్విని రెడ్డిని బతుకమ్మలు కోలాటలు డప్పు చప్పుల తో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ.చాకలి అయిలమ్మ ను స్ఫూర్తిగా తీసుకుని గడిల పాలను బద్దలు కొట్టాలని నయా నిజాం కేసీఆర్ ను దగా కొర్ దయాకర్ రావు ను తరిమికొట్టడనికి సిద్దంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే నియోజక వర్గానికి ఇండస్ట్రియల్ తీసుకు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పింస్తానని ఎమ్మెల్యే గా గెలిపిస్తే నాకు వచ్చే జీతం







కూడా మీ అందరి అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని మన పథకాలను చూసి కాపీ కొట్టి 100 రూపాయలు తగ్గించి చేశారని అవి నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధిక మెజార్టీతో తనని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి కోమళ్ళ మంజుల, సిపిఐ నాయకులు విశ్వేశ్వరరావు, తొర్రూర్ మాజీ సర్పంచ్లు బాపురెడ్డి, గోపాల్ రెడ్డి, బెస్ట్ సేల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, మహిళ నాయకురాలు మాలోతు సునీత,నాయకులు సోమిరెడ్డి, మొకాటి వెంకన్న, బానోత్ సాగర్, రామ్ లాల్, వీరన్న, శంకర్ నాయక్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నియంత పాలనకు చరమగీతం పాడాలి



(మొదటిపేజీ తరువాయి..)

500 రూపాయలకు సిలిండర్ ఇస్తుందన్నారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ సభలో సోనియా గాంధీ చెప్పిన మాట నిలబెట్టుకొని రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. సోనియా ఇచ్చిన తెలంగాణలో బాగుపడ్డది కేసిఆర్, వారి కుటుంబం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి, మొత్తం కేసీఆర్ కుటుంబం దోచుకుందని విమర్శించారు. యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రం నియంత పాలనలోకి చేరి, ప్రమాదపు టంచుల్లో ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారం కోసం బీఆర్ఎస్ ఎంతకైనా తెగిస్తుందన్నారు. తెలంగాణా ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే, ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీలన్నింటినీ నిలబెట్టుకుంటుందని డాలీ శర్మ అన్నారు. మాహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిలు మాట్లాడుతూ.. పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి వీస్తోందని, గెలవాలని పాలకుర్తి ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపించడం ఖాయమన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర దాల్వి, మహారాష్ట్ర ఎమ్మెల్సీ రాజేష్ రాథోడ్, ధరమ్ సింగ్, పార్లమెంటరీ ఇంచార్జి శోభారాణి, అనిల్ కుమార్, నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, కాకిరాల హరిప్రసాద్, ఎన్. ప్రవీణ్ రావు పెదగాని సోమయ్య, ఎర్రబెల్లి రాఘవరావు, సుంచు సంతోష్, సురేష్ నాయక్, అడ్డూరి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.







# హమాలీలకు భరోసా ఇచ్చిన కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 21:** పట్టణం కేంద్రంలోని పనిచేస్తున్న హమాలీలను ఏఐటీ యూసీ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి ఝాన్సీ రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు మీద పనిచేసే కార్మికులకు అదే విధంగా బండ కార్మికులకు ,సివిల్ సప్లై కార్మికులకు దాదాపు 150 కుటుంబాల కార్మికు లను కలుసుకొని, రేపు 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి యశస్వినీ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయవలసిం దిగా కోరారు..అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని అదేవిధంగా మీకు మధ్యాహ్నం,సాయంత్రం మీరు విశ్రాంతి తీసుకోవడానికి కోసం ఒక వెయిటింగ్ హాల్ నిర్మించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారు. హర్షాతిరేకాలు హమాలీలు వెలుగుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేం దర్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య,రోడ్డు మీద కార్మికుల నాయకులు వీరన్న, అదేవిధంగా సివిల్ సప్లై నాయకులు ప్రభాకర్ ,బండ కార్మిక ఉపాధ్యక్షులు మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పథకాలు

◆ దోమల పెంట సర్పంచ్ శారద

**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -దాస శ్రీధర్ నవంబర్ 21**

అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి బిఆర్ఎస్ పథకాలు అందాయని దోమల పెంట గ్రామ సర్పంచ్ శారద, డిప్యూటీ సర్పంచ్ కటకం మహేష్ అన్నారు. మంగళవారం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రచారంలో గువ్వల బాలరాజ్, కెసిఆర్ కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గువ్వల బాలరాజును గెలిపించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం..

## బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 21:** పట్టణంలో కేంద్రంలోని వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూర్ మున్సిపాలిటీ అద్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీ లక్ష్యం అని తెలిపారు.బీజేపి మ్యానిఫెస్టో విడుదలైన తర్వాత ప్రజల్లో బీజేపీ పట్ల అపారమైన నమ్మకం,విశ్వాసం పెరిగింది.. అని తెలిపారు.బీసి ముఖ్యమంత్రి,ఎస్సీ వర్గీకరణ వంటి సామాజిక న్యాయ హామీ ల పట్ల ఆయా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది అని తెలిపారు.బీజేపి తోనే సుస్థిర పాలన సాధ్యం అని తెలిపారు.రైతులకు వడ్లకు 3100/-మద్దతు ధర, పుట్టిన ప్రతీ ఆడబిడ్డ కు రెండు లక్షల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ వంటి హామీలు మ్యానిఫెస్టో లో పొందుపరచడం తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా,జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా విస్తృత ప్రచారం చేయడం తో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని, ఖచ్చితంగా తెలంగాణా లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.పాలకుర్తి స్థానిక నేత,రైతు బిడ్డ బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గారిని గెలిపించి స్థానికేతరులైన బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తరిమి కొట్టాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్,బూత్ అధ్యక్షులు సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ శివ,కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

